భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

25, అక్టోబర్ 2026, ఆదివారం | భారత్ సమాచార్

# ఎర్రబెల్లిగూడెంలో SBI మినీ బ్యాంక్ ప్రారంభం



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా**: గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేసేందుకు మహబూబాబాద్ జిల్లా ఎర్రబెల్లిగూడెంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) మినీ బ్యాంక్ సర్వీస్ సెంటర్ పాయింట్ (CSP) ప్రారంభమైంది. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎర్రబెల్లిగూడెం సర్పంచి ఉష అశోక్, బడి తండా సర్పంచి బిలావత్ ధనమ్మ అమృనాయక్, సొల్ల తండా సర్పంచి సుజాత వాసు కలిసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ మినీ బ్యాంక్ కేంద్రం SBI నెల్లికుదురు బ్రాంచ్ పరిధిలో పనిచేయనుంది. గ్రామానికి చెందిన గడ్డం వేణు బిజినెస్ కరస్పాండెంట్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ కేంద్రం అందుబాటులోకి రావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు పొందేందుకు సౌకర్యంగా ఉంటుందని సర్పంచులు తెలిపారు.

## గ్రామంలోనే బ్యాంకింగ్ సేవలు

ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. బ్యాంకు సంబంధిత పనుల కోసం గతంలో నెల్లికుదురు మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. గ్రామంలోనే SBI మినీ బ్యాంక్ కేంద్రం ఏర్పాటు కావడంతో ప్రజలకు ప్రయాణ భారం తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన SBI అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మినీ బ్యాంక్ కేంద్రం నిర్వహణ బాధ్యతలు చేపట్టిన గడ్డం వేణును అభినందించారు.

## ఖాతాదారులకు అందుబాటులో ఉంటా

SBI సర్వీస్ సెంటర్ పాయింట్ బిజినెస్ కరస్పాండెంట్ గడ్డం వేణు మాట్లాడుతూ.. ఖాతాదారులకు నిరంతరం అందుబాటులో ఉంటూ బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బ్యాంకు పనుల కోసం మండల

కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించడంలో ఈ కేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. స్థానిక ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బండారు మల్లయ్య, ఉప సర్పంచులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దేవేందర్ రావు, వార్డు సభ్యులు అశోక్, విజేందర్, గ్రామస్తులు సతీష్ రావు, గడల అశోక్, బాలకృష్ణ, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## Is this conversation helpful so far?

© 2026 Bharath Samachar